# వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ కేంద్రం
# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
# వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం
# వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ లో వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ కేంద్రంను ఒక పరిశోధన పథకంగా వ్యవసాయ పంటల ముందస్తు ధరలను అంచనా వేయుటకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి ఆర్థిక సహాయంతో స్థాపించడం జరిగింది. ఈ కేంద్రం 2022-23 సంవత్సరం వానాకాలం (ఖరీఫ్) లో సాగు చేసే వివిధ రకాల పంటల ముందస్తు ధరలను పంట కోత సమయంలో ఏ విధంగా ఉండునో అంచనా వేయడం జరిగింది. ఈ ముందస్తు ధరలను అంచనా వేయుటకు రాష్ట్ర ప్రధాన మర్కెట్ల లోని 14 నుండి 20 సంవత్సరాల నెలవారీ మోడల్ ధరలను తీసుకొని విశ్లేషణ చేయడం జరిగినది. ఈ విశ్లేషణ ఫలితాలు మరియు మార్కెట్ సర్వేలను అనుసరించి 2022-23 వానాకాలం (ఖరీఫ్) పంట కోత సమయములో ధర ఏ విధముగా ఉండునో అంచనా వేయడం జరిగినది, దానిని అనుసరించి:

| క్ర.సం. | పంటలు | ప్రధాన మార్కెట్ | అంచనా ధరలు వర్తించు సమయం | అంచనా ధరలు (రూ./ క్వి.) |
|---|---|---|---|---|
| 1 | వరి (సాధారణం) | సూర్యాపేట్ | నవంబర్ - డిసెంబర్ | 1650-1960 |
| 2 | వరి (గ్రేడ్ ఏ) | జమ్మికుంట | నవంబర్ - డిసెంబర్ | 1850-2150 |
| 3 | మొక్కజొన్న | బాదేపల్లి | అక్టోబరు – నవంబర్ | 1870-2150 |
| 4 | జొన్న | మహబూబ్ నగర్ | సెప్టెంబర్ – అక్టోబరు | 1850-2300 |
| 5 | సజ్జ | నిజామాబాద్ | సెప్టెంబర్ – అక్టోబరు | 1550-1850 |
| 6 | రాగి | మహబూబ్ నగర్ | అక్టోబరు – నవంబర్ | 2350-2700 |
| 7 | పెసర | సూర్యాపేట్ | సెప్టెంబర్ – అక్టోబరు | 6100-6400 |
| 8 | కంది | తాండూర్ | జనవరి - ఫిబ్రవరి | 5800-6100 |
| 9 | మినుములు | తాండూర్ | సెప్టెంబర్ – అక్టోబరు | 5900-6150 |
| 10 | వేరుశనగ | గద్వాల్ | అక్టోబరు – డిసెంబర్ | 5400-5800 |
| 11 | సోయా చిక్కుడు | నిజామాబాద్ | సెప్టెంబర్ – అక్టోబరు | 6150-6550 |
| 12 | ప్రొద్దుతిరుగుడు | సిద్దిపేట్ | అక్టోబరు – నవంబర్ | 6500-6700 |
| 13 | ఆముదం | గద్వాల్ | డిసెంబర్ – జనవరి | 5700-5900 |
| 14 | ప్రత్తి | వరంగల్ | నవంబర్ - ఫిబ్రవరి | 8100-8600 |
| 15 | మిరుప | ఖమ్మం | జనవరి – మార్చి | 13500-15500 |
| 16 | పసుపు | నిజామాబాద్ | ఫిబ్రవరి - ఏప్రిల్ | 6700-6900 |

ముందస్తు ధరల గురించిన సమాచారం కోసం దిగువ  ఇవ్వబడిన ఫోన్ నెంబర్ల ని సంప్రదించ గలరు.

డా. ఆర్. విజయకుమారి, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్

మొబైల్ నం.:  9948780355, 9154828514

ఈ మెయిల్ :  amic.pjtsau@gmail.com

వెబ్ సైట్: https://pjtsau.edu.in/agri-marketing-intelligence.html

**గమనిక:** పైన తెలిపిన ధరలను వివిధ పంటల ముఖ్య మార్కెట్లలో గత 14 నుండి 20 సంవత్సరాల ధరలను విశ్లేషించి అంచనా వేయడం జరిగింది. పంట రకము, నాణ్యత, అంతర్జాతీయ ధరలు, ఎగుమతి లేదా దిగుమతి పరిమితుల మూలంగా అంచనా ధరలలో మార్పు ఉండవచ్చును. కావున భవిష్యత్ లో పంట ధరల మార్పునకు ఈ కేంద్రం ఏ విధమైన బాధ్యత వహించదు.